అయ్యయ్యో నీవంటి, అన్యాయ దైవము, నెయ్యడ గాననయ్య శ్రీరామయ్య... ॥ 2 ॥

ఇయ్యెడ నేను కుయ్యాడిన పలుకవు, అయ్యయ్యో యేమందు నయ్యా రామచంద్ర... ॥ 2 ॥

అయ్యయ్యో నీవంటి, అన్యాయ దైవము, నెయ్యడ గాననయ్య శ్రీరామయ్య... ***

ఎంతని వేడుదు, ఎంతని పాడుదు, ఎంతని దూరుదు, ఏమిసేతు రామ...

సుంత్రైనగాని నీ అంతరంగమదేమో వింత కరుగదు ఎంతో వేడినందులకైన...

ఎంతని వేడుదు, ఎంతని పాడుదు, ఎంతని దూరుదు, ఏమిసేతు రామ...

సుంత్రైనగాని నీ అంతరంగమదేమో వింత కరుగదు ఎంతో వేడినందులకైన...

అయ్యయ్యో నీవంటి, అన్యాయ దైవము, నెయ్యడ గాననయ్య శ్రీరామయ్య... ***

శరణన్న జనముల బిర బిర బ్రోచేటి, బిరుదు గలిగినయట్టి దొరవని నే..

నీ మరుగు జొచ్చినందు కరమర జేయుట, పరువే కరుణింప బరువే హరి హరి...

శరణన్న జనముల బిర బిర బ్రోచేటి, బిరుదు గలిగినయట్టి దొరవని నే..

నీ మరుగు జొచ్చినందు కరమర జేయుట, పరువే కరుణింప బరువే హరి హరి...

అయ్యయ్యో నీవంటి, అన్యాయ దైవము, నెయ్యడ గాననయ్య శ్రీరామయ్య... ***

కామిత మందార కలుష విదూర, తామసమేలర తాళజాలనురా...

మోము జూపవదేమి స్వామి భద్రాచల, రామదాసుని ప్రేమ రయమున నేలుము...

కామిత మందార కలుష విదూర, తామసమేలర తాళజాలనురా...

మోము జూపవదేమి స్వామి భద్రాచల, రామదాసుని ప్రేమ రయమున నేలుము...

అయ్యయ్యో నీవంటి, అన్యాయ దైవము, నెయ్యడ గాననయ్య శ్రీరామయ్య...

ఇయ్యెడ నేను కుయ్యాడిన పలుకవు, అయ్యయ్యో యేమందు నయ్యా రామచంద్ర...

అయ్యయ్యో నీవంటి, అన్యాయ దైవము, నెయ్యడ గాననయ్య శ్రీరామయ్య...

www.telugulyrics.org